ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ సెల్ఫీపాయింట్

ప్రారంభించిన కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ స్థానిక కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల కూడలి వద్ద ప్రత్యేక సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి మొదటి ఫోటో తీసుకోవటం ద్వారా సంబంధిత సెల్ఫీ పాయింట్‌ను సోమవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆమె వృద్ధులు, హిజ్రాలు, యువ ఓటర్లతో ఫొటోలు దిగారు. స్థానిక రెవెన్యూ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు ఓటర్లు సెల్ఫీ ఫొటోలు దిగడానికి అనువుగా చిన్న వేదిక, థర్మోకోల్ సీట్లతో డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక తహశీల్దారు బంగార్రాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మహేశ్ ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ ఆర్. జైభీమ్ కు నేషనల్ ఇంటిగ్రిటీ అవార్డు కైవసం

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల 22 న రాత్రి హైదరాబాద్ లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత గణతంత్ర వేడుకలు ను ఘనంగా నిర్వహించారు.వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం హెల్త్ కేర్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలోఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను ఘన సన్మానిచడం జరిగింది. కార్యక్రమంలో బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సి.ఐ. ఆర్. జైభీమ్‌ను వేణుగోపాలచారి, చైర్మన్ తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, వి. కృష్ణ మోహన రావు, చైర్మన్, తెలంగాణ స్టేట్ బి. సి. కమీషన్, యు.శ్రీనివాస గుప్తా, చైర్మన్ తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎర్రబెల్లి ఉషా దయాకర్రావు చే నేషనల్ ఇంటిగ్రిటీ అవార్డు పురస్కారంను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జైభీమ్ మాట్లాడుతూ తనకు ఇటువంటి పురస్కారం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ అవార్డు సమాజం పట్ల తన భాధ్యత ను మరింతగా పెంచిందని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జైభీమ్ కు నేషనల్ ఇంటిగ్రేడ్ అవార్డు రావడంతో ప్రజలు ప్రజాసంఘాలు, కారుణ్య ఫౌండేషన్, రోటరీ క్లబ్ తదితర సంఘాల నాయకులు జై భీమ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు...

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : విజయనగరం పట్టణం బీసీ కాలనీకి చెందిన 66 ఏళ్ల నిరుపేద వృద్ధురాలు మానాపురం సావిత్రమ్మ కుమారుడు నరాల బలహీనతతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. అదేవిధంగా ఎస్ కోట మండలం ధర్మవరం ఎస్సీ కాలనీకి చెందిన ఆకేటి జానకమ్మ, టీబీ వ్యాధి తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులు మందులకే సరిపోక ఇబ్బందులు పడుతున్న వీరి దయనీయ పరిస్థితిని తెలుసుకున్న విజయనగరం యూత్ ఫౌండేషన్ రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామష్, జాప్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గొర్లె సూరిబాబు, జర్నలిస్ట్. పల్ల శివ,సంస్థ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్ శరత్, రాము, విజయ్, కళ్యాణ్,వినయ్, వంశీ,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వివిధ రకాల పోటీలు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మండల కేంద్రంలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల విద్యాశాఖ అధికారి విమలమ్మ పర్యవేక్షణలో వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు జరిపారు ఈ పోటీల్లో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

లోకేష్ ఏ హోదాలో పర్యటనకు వస్తున్నారు?

జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: జీవో 1పై అభ్యంతరం తెలుపుతున్న వారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమావేశాలు నిర్వహించుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలుసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పర్మిషన్ పెట్టనంటున్నారని, ఏ నాయకుడైనా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలన్నారు. అసలు లోకేష్ ఏ హోదాలో పాదయాత్రకు వెళుతున్నారో చెప్పాలని శ్రీనివాసరావు కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అడిగిన వివరాలు అందించి ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గతంలో కూడా అనుమతులు తీసుకునే పాదయాత్రలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అలాగే జిల్లా ధాన్య సేకరణపై మాట్లాడుతూ అధికారులు చేసిన కృషి అభినందించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, విజయ నగరం జిల్లాలో 2.64 లక్షల మెట్రిక్ టన్నులు, పార్వతీపురం 1.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో 950 కోట్ల రూపా యలను సంక్రాంతి పండుగలోగా రైతులకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. డిసెంబర్ 20 ధాన్యం సేకరణ ప్రారంభమైందని, అనుకున్న విధంగా ధాన్యం సేకరణ అధికారులు పూర్తి చేశారన్నారు. ఇంకా కొన్ని చోట్ల రైతులు ధాన్యం అందించలేదని, వారి నుంచి ధాన్య సేకరణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదినవేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా డెంకాడ మండలం మాజీ ఎంపిపి కంది చంద్ర శేఖర రావు ఆధ్వర్యంలో సోమవారం అక్కివరం పరమేశ్వర ఆలయం వద్ద నారా లోకేష్ బాబు పేరున డెంకాడ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరు 111 కొబ్బరి కాయలతో అభిషేకం నిర్వహించారు అనంతరం యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని కోరుకుంటూ, కొనాడ జంక్షన్ వద్ద కేంపస్ చాలెంజ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన జరిగింది. కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జి పతివాడ నారాయణాయ స్వామినాయుడు విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ శివ రామ విద్య సాగర్ నాయుడు , నెల్లిమర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు చిల్ల పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం అలుగోలు ఉన్నత పాఠశాలలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి ఈశ్వర్ కౌశిక్, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, సౌత్ సెంట్రల్ రైల్వే సలహా సభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో రహదారి భద్రతా పై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతా అవగాహన సదస్సులో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిశంకర్ ప్రసాద్, డా॥సాయి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ త్రినాథ్ రావు, విశాల్ గుప్తా పర్యవేక్షణలో జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో యువత మృతి చెందుతున్నారని, హెల్మెట్, సీటు బెల్టు ధరించక పోవడంరహదారి నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి.వి. రామమూర్తి. మాట్లాడుతూ రహదారి ప్రమాదాలకు గురికావడం వల్ల తల్లిదండ్రులకు , కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని కలిగిస్తుందని అన్నారు . ఈ సదస్సులో సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ మేడమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగిన ధాన్యం కొనుగోలు : ఆందోళనలో అన్నదాతలు

విశాలాంధ్ర-భోగాపురం : ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పండగ ముందు నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆగిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతూ తక్షణం ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి ఇప్పుడు టార్గెట్ లేదని రకరకాల కారణాలు చెబుతూ రైతులను వారాలు తరబడి ఇబ్బందులు పెట్టడం దారుణమన్నారు. ఈ విషయమై సివిల్ సప్లై డి ఎం వద్ద ప్రస్తావించగా ధాన్యం కొనుగోలు చేయాలంటే ఏ గ్రామంలో ఎంతమంది రైతులున్నారో, ఎన్ని టన్నుల ధాన్యం ఉందో వివరాలు సేకరించి యాప్ అప్లోడ్ చేయిస్తున్నామని దీనికి కొంచెం సమయం పడుతుందని ఈ ప్రక్రియ పూర్తి అయినా వెంటనే ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. ఈ క్రాప్ చేసినప్పుడు ఎంత మంది రైతులు ఉన్నారు వారి దగ్గర ఎంత ధాన్యంఉన్నాయో అధికారులు తెలుసుకోలేకపోవటం సిగ్గుచేటన్నారు. ఇన్ని రోజుల కాలయాపన అనంతరం ఇలా చెప్పడం సరికాదన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి పండించిన పంటను అమ్ముకోవడానికి చాల ఇబ్బందులు పడాల్సివస్తున్నదని రైతన్నలు భాదపడుతూ నాయకులూ అధికారులు త్వరగా స్పందించి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని అన్నదాతలు కోరుతున్నారు.

రాష్ట్రాల ఆర్థిక వనరులు అంశంపై న్యూఢిల్లీలో జాతీయ వర్క్‌షాప్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్రాల ఆర్థిక రాబడులు, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పన్నుల రాబడి, కేంద్ర పరిధిలోని పన్నుల రాబడిలో వాటాలు, ఇతర రాబడులు అనే అంశాలపై న్యూఢిల్లీలో జాతీయ వర్కుషాపును సోమవారం నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వర్కుషాపులో రెవిన్యూ లోటు కింద కేంద్రం చేసే సహాయం, స్థానిక సంస్థల పన్నులు, విపత్తు నిర్వహణ గ్రాంటు, పెట్టుబడి ఖర్చులు అనగా ఆస్తుల కల్పనకు అయ్యే ఖర్చులు, రుణాల తిరుగు చెల్లింపు, రెవిన్యూ ఖర్చులు అనగా సిబ్బంది జీతభత్యాలు, పెన్షన్లు, స్థానిక సంస్థలకు నిధుల విడుదల మొదలగు వాటి గురించి విధి విధానాలు, వాటి నిర్వహణకు అనుసరించాల్సిన వ్యూహాలు గురించి ఆర్థిక వేత్తలు సదస్సుకు హాజరైన సభ్యులకు వివరించారు. సదస్సులో జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, పి.వి.వి. సూర్య నారాయణరాజు(సురేష్‌బాబు), పలు రాష్ట్రాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

108లో డెలివరీ.. తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలం చిన్నయ్యపేట గ్రామానికి చెందిన కొమారపు లక్ష్మికి ఆదివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న 108 సిబ్బంది హాస్పిటలికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే ఈఎంటి ఈశ్వరరావు డెలివరీ చేశారు. లక్ష్మీ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతోపేషెంట్ బంధువులు సిబ్బందిని అభినందించారు.

భూములు రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పాలవలస గ్రామంలో భూములు రీ సర్వే కార్యక్రమాన్ని వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్తుగా ప్రవేశపెట్టిన భూ సర్వేను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, గ్రామ వైసిపి నాయకులు బి. శ్రీనివాసరావు, అప్పల నాయుడు, మండల సర్వే శివ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రవంతి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: ఎన్నో ఏళ్లగా కేవలం సేవా దృక్పథంతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్ దొరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె ప్రవంతి మాట్లాడు తూ ఎన్నో ఎలాగా సేవా దృక్పథంతో పనిచేస్తున్న మాకు నేటికీ సరైన గుర్తింపు ఇవ్వకపోవడం చాలా బాధాకరం అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ఛార్జీలు పెంచలేదని, చాలీచాలని మేస్ఛార్జీలతో ఏజెన్సీలను నడపలేకపోతున్నామన్నారు రాష్ట్ర ప్రభు త్వం మెనూ పెంచుతూ పోవడం వల్ల భోజన కార్మికుల మీద విపరీతమైన భారం పడుతుందన్నారు. మెనూ ప్రకారం మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ కింద గ్యాస్ ను వంట ఏజెన్సీలకు సరఫరా చేయాలని, నాడు నేడు రెండో విడత వంట గదులు నిర్మించాలన్నారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్క రించకుంటే రానున్నకాలంలో నిరసన కార్యక్రమాలను చేపడతామ న్నారు. కార్యక్రమంలో పి లక్ష్మి, భోజన పథక కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -జామి/ఎల్‌కోట : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను సోమవారం శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ,మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఆధ్వర్యంలో లక్కవరపుకోటలో వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గస్థాయి టీడీపీ నాయకులు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగుయువత, తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తల సమక్షంలో లలిత కుమారి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరము ఆమె మాట్లాడుతూ లోకేష్ బాబు త్వరలో చేపట్టబోయే యువగళం పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గం స్థాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్‌లు,అనుబంధ కమిటీ నాయకులు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగుయువత, తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

పెరుమాళి వసతి గృహాన్ని ఎంపీడీఓ తనిఖీ



విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో పెరుమాళి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సోమవారం తనిఖీ చేసిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా వసతిగృహం యొక్క పడక గదులు, సౌచాలయాలు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించి హాస్టల్ పరిసర ప్రాంతాలలో పొదలు, తుప్పలు పెరగకుండా చూసుకోవాలని, రాత్రి వేళలలో పిల్లలను ఆరుబయట ఉండకుండా చూసుకోవాలని, పిల్లలు అనారోగ్యం, అంటువ్యాధుల బారిన పడకుండా పడక గదులు, మరుగుదొడ్లు శుభ్రంగా శానిటేషన్ ఎప్పటికి అప్పుడు చేయించాలని, పిల్లలకు ఏజెన్సీ వారు సరఫరా చేసిన దినుసులు సరిగా లేకపోతే వెంటనే పై అధికారులకు తెలిపి సరయిన సరుకులు తెప్పించుకోవాలని, విద్యతో పాటుగా మానసిక ఉల్లాసం కొఱకు క్రీడలతో విద్యార్థులను ప్రోత్సహించాలని వసతిగృహం వార్డెన్ వారికి సూచించారు.

పార్వతీపురం మన్యం

జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వండి

సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు

విశాలాంధ్ర-బెలగాం : జగనన్న గృహ నిర్మాణానికి లబ్దిదారులకు ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు, జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్నలు డిమాండ్ చేశారు. జగననగ్న ఇళ్ళకు 5లక్షలు ఇవ్వాలనే డిమాండ్‌తో సోమవారం గోడపత్రికలను సిపిఐ జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయం సరిపోక లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారన్నారు. జగనన్న కాలనీలలో చాలా గృహాలు పునాదులకే పరిమితం అయ్యాయని, అక్కడున్న నివాసాలకు వెళ్లి లబ్దిదారులను సిపిఐ బృందం అడిగి తెలుసుకుందని, ప్రభుత్వ సహాయం సరిపోక అదనపు భారం భరించలేక చాలామంది ఇల్లు కట్టుకోలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగనన్న గృహ లబ్ధిదారులకు 1,80,000 నుండి 5 లక్షల రూపాయలు పెంచాలని, టిడ్కో గృహాలకు న్యాయం జరగాలని లబ్ధిదారులందరూ ఫిబ్రవరి 6న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలిరావాలని కోరారు. జగనన్న గృహాలను పరిశీలించామని ఇంకా చాలామందికి ఇల్లు ఇవ్వాలని, కొన్ని ప్రాంతాల్లో ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, సమితి సభ్యులు పువ్వల ప్రసాద్, జి. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ 127 వ జయంతి ఉత్సవాలు



విశాలాంధ్ర-సాలూరు రూరల్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఉత్సవాలు సాలూరు ఏరియా సిపిఐ కార్యదర్శి సిద్ధాబత్తుల రామచంద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక బోసుబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి తరిమివేయడంలో నేతాజీ వీరోచిత పోరాటం మరువలేనిదన్నారు.ఆజాద్ హిందూ ఫౌజ్ సైన్యాన్ని స్థాపించి బ్రిటీష్ వారి గుండెల్లో వణుకు పుట్టించాడన్నారు. ఆయన త్యాగాన్ని ప్రతీ ఒక్కరు స్మరించుకోవాలని కోరారు. కేంద్రం రైతాంగప్రయోజనాలకు వ్యతిరేకంగా చేసిన 3 వ్యవసాయ చట్టాలను రద్దుచేసి రైతులను,కార్మికులను ఆదుకోవాలన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమదివస్ గా పరిగణించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కరణం.శంకర్రావు,సంతోష్,రెడ్డి. శంకర్రావు,గొర్లి.రమేష్ ,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

శంబర పోలమాంబ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు



విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం శంబర గ్రామం లో సోమవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శంబర పోలమాంబ జాతర సందర్భంగా లక్షలాది భక్తులు భక్తులకు ఏర్పాట్లు ఇబ్బందులు కలగకుండా విశాఖ రేంజ్ డిఐజి ఎస్ హరికృష్ణ డిఎస్పిలతో లక్షలాది భక్తులకు ఇబ్బందులు కలగకుండా లా అండ్ ప్రకారంగా భద్రత సిబ్బంది 700 మంది 150 మంది అదనంగా పోలీస్ సిబ్బంది 850 మందిని హరికృష్ణ తెలిపారు క్యూలైన్ పరిశీలించారు వనమగుడి, చదురగుడి ఆన్లైన్ టికెట్లు పరిశీలించారు సిరి మాను తిరిగి ప్రదేశాన్ని డీఐజీ ఎస్ హరికృష్ణ డిఎస్పీలు సిలు ఇతర సిబ్బందితో పరిశీలించడం జరిగింది ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. సిరిమానోత్సవం జరిపే పూజారి జన్ని ప్యాకాపు రామారావు సిరిమానో నోత్సవాన్ని అధిరోహిస్తాడు

సచివాలయ నిర్మణాలు పూర్తి చేసేదెన్నడో

విశాలాంధ్ర-కురుపాం: తూర్పు ముఠాలోని వలసబల్లేరు పంచా యతీ గ్రామ పంచాయతీ సచివాలయం,రైతు భరోసా కేంద్రం లనిర్మాణాలు పూర్తి కాక పోవడం సచివాలయ,రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర మొదటి ప్రాధాన్యత అభివృద్ధి పనులు గా నిర్దేశించీ త్వరితగతిన పూర్తి చేయాలని పదేపదే ఆదేశించిన మండల ఇంజనీరింగ్ అధికారులు కు పట్టడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. సచివాలయం భవనం శ్లాబ్ వేసి వదిలేస్తే రైతు భరోసా కేంద్రం పిల్లర్ గోతులు తీసి ,పిల్లర్ ఫ్రేమ్ లు, చట్రాలు కట్టి వదలేశారు.అంతేకాక మండలం లోని అత్యధిక భవనాలు నిర్మాణ పరిస్థితి ఇదే... ఇంజనీరింగ్ అధికారులు భవన నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మండలం లో 23పంచాయతీలలో 20సచివాలయాలు ఉన్నాయి. ఒక్కో సచివాలయంలో ,ఆర్ బికె కలిసి సుమారు 25-30మంది వరకు సిబ్బంది ,గ్రామ వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు.. వీరు సౌకర్య వంతంగా కూర్చొని విధులు నిర్వహించీ ప్రజలకు సేవలు అందించలేని పరిస్థితి అని చెప్పక తప్పదు. ఇరవై సచివాలయాల్లో కురుపాం 2ప్రారంభంశకాగా కిచ్చాడ ,గుమ్మ ,గొటివాడ ,బియ్యాలవలస ,మరిపిల్లి ,పెదగొత్తిలి దాదాపు నిర్మాణాలు పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో నిర్మణాలు మిగిలి పోయాయి.

అవ్వ తాత కంటి వెలుగు కార్యక్రమం అమలుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: రాష్ట్రంలో అమలవుతున్న డా. వైయస్ఆర్ అవ్వ తాత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగన్నాథం సోమవారం అధ్యక్షతన పార్వతీపురం మన్యం జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు అందరికీ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా. సుకుమార్ బాబు కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించి కార్య క్రమం ను ఇంకా ముందుకు సాగి పూర్తి అవడానికి సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్యక్రమం అమలులో మన మన్యం జిల్లా ప్రథమ స్థానం సాధించింది అని అన్నారు. ఇప్పటి వరకు 60 వయసు దాటిన వారు లక్షా ఆరు వేల మందికి గాను ఇప్పటి వరకు 65,851 మందికి నేత్ర పరీక్షలు జరిపి 62.02% తో ప్రథమ స్థానం లో వున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేత్ర వైద్య అధికారులు అందరినీ కొనియాడారు. ఇలానే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి జీరు.నగేష్ రెడ్డి మరియు జిల్లా లో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాల అమలు బాధ్యతలు ఎంపిడిఓలకు అప్పగింత

విశాలాంధ్ర-పార్వతీపురం: సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన భాద్యత మండల అభివృద్ధి అదికారులపై ఉందని కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. హౌసింగు, గ్రామీణనీటిసరఫరా, నరేగాపనులు, పంచాయతీ, రెవిన్యూ శాఖలద్వారా అమలవుచున్న ప్రభుత్వ పథకాల లక్ష్యాలఛేదనపై మండల అధికారులతో సోమవారం కలెక్టరు కార్యాలయంనుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో అమలయ్యే సంక్షేమ పథకాలు అన్నింటిని మండల అభివృద్ధి అదికారులు పర్యవేక్షించాలని, వాటి అమలుకు పూర్తి భాద్యత తీసుకోవాలని ఆదేశించారు. ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. పెండింగు బిల్స్ అన్నీ చెల్లించడం జరిగిందని, నిధులకు కొరత లేదని తెలిపారు. లబ్దిదారులకు అవగాహన కల్పించి, పనులు వేగవంతం చేయాలని తెలిపారు. పి. ఎం .జె.వై. కార్డులకు ఇ-కెవైసీ అనుసంధానం కొన్ని మండలాలలో తక్కువగా ఉందని దాని వలన జిల్లా సరాసరి శాతం తక్కువగా వస్తున్నదని కావున జిల్లా సరాసరి 70 శాతం పూర్తిచేయాలన్నారు. జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్ మాట్లడుతూ రెవిన్యూ శాఖకు సంబంధించి సకాలంలో మ్యుటేషన్లు, కరెక్షన్లు సరిదిద్దాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 15కోట్ల 5లక్షల డబ్బులు చెల్లింపు: ఏజిఎం అప్పారావు

విశాలాంధ్ర-సీతానగరం: సంకిలి ప్యారీ చక్కెరకర్మాగారంలో ఇంతవరకు 2లక్షల 14వేల టన్నుల చెరకు గానుగ చేశామని, జనవరి 15వరకు రైతులకు 15.5కోట్ల రూపాయలను చెల్లించినట్లు కర్మాగార కేన్ ఏజిఎం అప్పారావు తెలిపారు. సోమవారం ఆయన సీతానగరం మండలంలో విలేకరులతో మాట్లాడారు.ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగార పరిధిలో 48వేల 500టన్నుల చెఱకు గానుగ చేశామని, బీమసింగి పరిదిలో 6వేల 500టన్నుల క్రషింగు చేశామని చెప్పారు. కర్మాగారపరిధిలో ఇంకా 3లక్షల 36వేల టన్నుల చెరకు గానుగ ఆడాల్సి ఉందన్నారు. ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగార పరిధిలోని లక్ష 10వేల టన్నుల చెరకు, భీమసింగి పరిదిలో 5వేల టన్నుల చెరకు గానుగకు వచ్చే అవకాశం ఉందన్నారు. నవంబర్ 19న చెఱకు గానుగ ప్రారంభం చేశామని, మరో మూడు నెలలపాటు సాగే అవకాశం ఉందన్నారు. బెల్లం క్రషర్లుకు తక్కువ ధరకు చెరకును అమ్మివేసి రైతులు నష్టపోవద్దని కోరారు. రైతులు చెరకు సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఆయనతోపాటు ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి : కలెక్టరు ను కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నియోజకవర్గం పరిధిలో గల గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావుని కలెక్టర్ కార్యాలయం వద్ద కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూపాలని పలువురు గిరిజనులు కోరారు.అలానే సవర బాషా విద్యా వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేని సవర భాష విద్య వాలంటీర్లు కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలు తెలియజేశారు. బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు సవర భాష విద్య వాలంటీర్లను రెన్యువల్ చేయాలని కోరారు. ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ మేరకు వెంటనే ఎమ్మెల్యే, కలెక్టర్ నిశాంత్ కుమార్ తో ప్రత్యేక సమావేశమై నియోజకవర్గ సమస్యలతో పాటు పైన తన దృష్టికి వచ్చిన గిరిజనుల, విద్యా వాలంటీర్లు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పరిష్కారానికి ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియచేశారు.

ఫ్యామిలీ డాక్టర్ ను సందర్శించిన డిఐఓ

విశాలాంధ్ర-గరుగుబిల్లి/బెలగాం : ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు కోరారు. ఈ మేరకు గరుగుబిల్లి మండలం కొంకిడివరం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ పి.ఎ. ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించారు.

19 మంది వ్యాపారులపై కేసు నమోదు

విశాలాంధ్ర-సీతంపేట: తూనికలు కొలతలు అసిస్టెంట్ కమిషనర్ రాధాకృష్ణ. సీతంపేట సంతలో సోమవారం తూనికలు కొలతలు విజయనగరం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో దుకాణదారులపై దాడులు నిర్వహించే 19 మంది వ్యాపారస్తులు కొలతలు వ్యత్యాసం నకిలీ వస్తువులు విక్రయాలు చేపట్టడంపై కేసులు నమోదు చేయడం జరిగిందని తూనికల కొలతలు అసిస్టెంట్ కమిషనర్ రాధాకృష్ణ తెలిపారు. తూకం గుండులుక్కు సీల్ వేసినట్టు తెలిపారు. మన్యం ప్రాంతంలో ఎటువంటి అక్రమాలు పాల్పడిన నకిలీ సామాన్లు అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రత్నరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

క్రమశిక్షణ పేరుతో గురుకులంలో వసూళ్లు



విశాలాంధ్ర-భామిని: బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో విద్యార్థుల నుండి వసూళ్ళకు పాల్పడుతున్నారు. గురుకు లంకు ఆలస్యంగా వస్తె విద్యార్థులపై అదనపు భారం. మండల కేంద్రంలో గల అంబేత్కర్ గురుకుల బాలికల పాఠశాల లో 5తరగతి నుండి ఇంటర్మీయెట్ చదువుకున్నా విద్యార్థులు దసరా,సంక్రాంతి పండుగ సందర్బంగా వచ్చే సెలవులలో ఇళ్లకు వెళ్లిన విద్యార్థులకు క్రమశిక్షణ పేరుతో పాటశాల కు అవసరమైన సామాగ్రిని తమ ఇళ్ళు నుండి ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు తీసుకురావాలని హౌస్ టీచర్స్ హుకుం జారీ చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.సోమవారం సంక్రాంతి పండుగ సెలవులు తరువాత ఆలస్యంగా పాటశాల కు తమ పిల్లలను తీసుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు క్రమ శిక్షణ పేరుతో పాఠశాల కు గోడ గడియారాలు, చీపుర్లు, తినుబండారాలు, తరగతి గదిలో ఉపయోగించే పలు వస్తువులు తీసుకురావడంపై వివరణ కోరగా పాటశాల లో వినియోగించే వస్తువులు పాటశాల నిధులనుండి ఖర్చు చేయకుండా క్రమశిక్షణ పేరుతో విద్యార్థుల కు వస్తువులు తీసుకురమ్మన్నారని వారంతా ఆవేదన వ్యక్తంచేశారు.ఇలా విద్యార్థులు తలిదండ్రులు పై అదనపు భారం తగదని వారంతా దూర ప్రాంతాల నుండి పాటశాల కు తీసుకువచ్చిన వారికి బస్సు చార్జీల తోపాటు అదనంగా భారం పెట్టడం సరికాదని పలువురు చర్చించుకుంటున్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు



విశాలాంధ్ర -పాలకొండ: పట్టణ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఎస్. సర్వేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నగర పంచాయతీ ఆవరణలో పట్టణపరిధిలో ఉన్న వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో పాలిథిన్ కవర్లు వాడకం నిషేధించడం జరిగిందని, ఎవరైనా ప్లాస్టిక్ అమ్మిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఆయనతోపాటు అకౌంటెంట్ బాపినీడు, తదితరులు ఉన్నారు.

స్పందనకు 221 వినతులు

పెండింగ్ లేకుండా పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 221 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 166 అందాయి. డి.ఆర్.డి.ఎ కు 17, హౌసింగ్ కు 15, మున్సిపల్ శాఖ కు 7, వైద్య శాఖ కు 11, మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు . పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. స్పందన లో అందిన వినతులు పెండింగ్ పెట్టకుండా గడువు లోగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

ఘణంగా లోకేష్ బాబు పుట్టినరోజు

విశాలాంధ్ర-సీతంపేట: యువనేత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను సీతంపేట క్యాంపు కార్యాలయంలో ఘణంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. అనంతరం మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా భూదేవి గారు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. అలాగే యువనేత చేపడుతున్న యువగళం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపీపీ యస్.మాలయ్య, సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపి యస్ కుంపి,యస్ మంగన్న ,గంగయ్య,యువనాయుకులు యస్ కూర్మారావు, రమేష్ ,మల్లేష్, అప్పారావు మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు...

కురుపాం: స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయంలో మండల కన్వీ నర్ కె.వి కొండయ్య ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టి కార్యదర్శి నారా. లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సోమవారం పార్టీ నాయకులు కిమిడి. రామరాజు ,నందివాడ. కృష్ణబాబు లతో కలిసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాభోయో ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి అఖండ విజయం సాధిస్తుందని...కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు బలగ.రామకృష్ణ ,దొనక.జాన్ ,నీలకంఠ ,సాయి ,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

విజయనగరంటౌన్: విజయనగరం కార్పొరేషన్ లో తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేమలి చైతన్య బాబు, గొలగాన సురేంద్ర, టీఎన్ ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాదుగుల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. వేడుకల్లో భాగంగా ముందుగా బీసీ హాస్టల్లో విద్యార్థులు మధ్య కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వడం జరుగుంది. తర్వాత పట్టణంలో ఉన్న పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం పైడితల్లి అమ్మవారి ఆలయంలో 101 కొబ్బరి కాయలతో పూజలు నిర్వహించి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా ద్విగ్విజయంగా పూర్తి కావాలని కోరారు. కార్యక్రమంలో తూర్పు కాపు రాష్ట్ర కన్వీనర్ కంది మురళీ నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి కనకల మురళీ మోహన్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసాదుల ప్రసాద్, అల్తి బంగారు బాబు, మాజీ అధ్యక్షులు కర్రోతు నర్సింగ్ రావు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొద్దుల నరసింగరావు, గంటా పోలీనాయుడు, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొండ్రు శ్రీను, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు మైలపల్లి వాసు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఆధ్వర్యంలో..



నారా లోకేశ్ జన్మదిన వేడుకలు సోమవారం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మీసాల గీత మాట్లాడుతూ నాలుగు రోజుల్లో నారా లోకేశ్ చేపట్టబోయే యువ గళం పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం కాబోతోందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ అధ్యక్షులు సైలాడ త్రినాథ్, మాజీ కౌన్సిలర్లు రొంగలి రామారావు, కెల్లా సూరిబాబు, కార్యకర్తలు ఎర్ర ఎర్రి నాయుడు, అంబళ్ళ సూర్యప్రకాష్, గుప్త, సుంకరి శ్రీను, రాజు, రవి తదతరులు పాల్గొన్నారు.



గజపతినగరం : నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం గజపతినగరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఆధ్వర్యంలో ఆయన పార్టీ కార్యాలయంలో కేకుకట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27న కుప్పంలో జరిగే యువగళంకు ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది యువకులు సంఘీభావంగా తరలిరావాలని కోరారు. అనంతరం పేద ప్రజలకు 300 మందికి చీరలు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లంక సత్యనారాయణ లంక చిన్నం నాయుడు మిత్తి రెడ్డి వెంకటరమణ సన్యాసినాయుడు మహేష్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



చీపురుపల్లి : ప్రజలు కోసం పోరాటం చేస్తున్న లోకేష్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున కోరారు. లోకేష్ జన్మదిన సందర్భంగా సోమవారం చీపురుపల్లి కార్యాలయంలో కేక్ కట్ చేసారు. రాష్ట్రములో అరాచక పాలన పై లోకేష్ రాజీలేని పోరాటం చేస్తున్నారు. ప్రజలు సమస్యలు పై గళం వినిపించేందుకేపాదయాత్ర చేస్తానంటే అనుమతి ఇవ్వకపోవటం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు,వెన్నె సన్యాసి నాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు, చనమల మహేశ్వర రావు,ముల్లు రమణ,గవిడి నాగరాజు, కెంగువ ధనుంజయ, అరతి సాహు,వెంపడాపు రమణ మూర్తి పాల్గొన్నారు.



వేపాడ/లక్కవరపుకోట : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దినం పురస్కరించుకొని శృంగవరపుకోట నియో జకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి స్వగృహం లక్కవరపుకోటలో సోమవారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచు కొనిసంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట వేపాడ మండలాల ప్రధాన కార్యదర్శులు కరెడ్ల ఈశ్వరరావు కొట్యాడ రమణమూర్తిలు, ఎల్.కోట మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, ఎల్.కోట మండల తెలుగుయువత అధ్యక్షుడు శ్రీనాథ రాజేష్,ఎల్ కోట మండల టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు కొండలరావు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగుయువత తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం పార్వతీ పురంలో ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపూడి శ్రీదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ నీ టీడీపీ కార్యాలయం నుండి పాత బస్టాండ్మీదుగా పార్వతిపురం పట్టణంలోని బైపాస్ రోడ్డు గా నిర్వహించి శ్రీ సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పట్టణ మండల పార్టీల అధ్యక్షులు జి రవికుమార్, డి మోహన్ రావు, కే తిరుపతి, కౌన్సిలర్లు బడే గౌర్నాయుడు, కోలా మధుసూదన్ రావు, తదితర్లు పాల్గొన్నారు.

పరిష్కారం దిశగా స్పందన దరఖాస్తులు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.స్పందనలో ప్రజలు తెలియజేసిన సమస్యలపై వారి సమక్షంలోనే సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కారం చూపిస్తున్నారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జాయింటు కలెక్టరు ఒ.ఆనంద్ తో కలసి స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో సామాజిక,వ్యక్తిగత సమస్యలపై 96 అర్జీలు అందజేసారు.విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ కార్యాలయంలో సెల్లార్ నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అర్జీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాధం, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం. వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించండి : కలెక్టర్‌కు జనసేన వినతి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్/ బెలగాం: జిల్లాలో గల గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులు తెప్పించాలని జిల్లా కలెక్టర్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి పార్వతిపురం మన్యం జిల్లాలోని గిరిశిఖర, గిరి ప్రాంతాల రహదారులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు శరవేగంగా దూసుకుపోతున్న కాలంలో కూడా రోడ్డు సదుపాయం లేక అత్యవసర వైద్యం అందక, అభివృద్ధికి నోచుకోక జిల్లాలో గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయన్నారు. రోడ్లు వేస్తేనే అభివృద్ధి సాధ్యం అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నిధులను, అలాగే రిమోట్ ఏరియా ప్రోగ్రాం (ఆర్.ఐ. ఏ.డి.పి)నిధులను తెప్పించి జిల్లాలో ఉన్న గిరిజన, గిరిశిఖరగిరి ప్రాంతాల గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాల విభజన అనంతరం ఆ నిధులు జిల్లాకు ఆగిపోయినట్లు తెలిసింది అన్నారు. అలాగే గ్రామాల మధ్య లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫీడర్ అంబులెన్సులు విషయంలో మోనిటరింగ్ గాడిలో పెట్టాలన్నారు. జిల్లాలోని పూసునంది, జిమేసు, బెడ్డ, జోప్పంగి, తేగల పాడు, కుంతేసు, తినుకు, బద్దిడి, గూనకల్లు, గొర్లిమ, జిండా, కేరంగి మిలియ కంచురు, శతాభి, కొటియా గ్రామాలు, గంజాయి భద్ర, దూళి భద్ర, మారయ్యపాడు, ఒద్రుబంగి, శికరపాయ, కొండ బిన్నుడి, వాడబాయి, వామాసి, అడ్డంగి, జంగిడి భద్ర తదితర గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు.గిరి ప్రాంతాలకు రోడ్డు సదుపాయం కల్పించి, డోలీలు బాధల నుండి విముక్తులను చేసి గిరిజన అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పందిస్తూ నిధులు తప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

మేలైనవ్యవసాయ పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని ఆర్.వెంకంపేట గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులపై క్లస్టర్ శిక్షణా కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. రైతులకు మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ గ్రామవ్యవసాయ సహాయకులతో కలసి శిక్షణ ఇచ్చారు. ఎంట్రీ పాయింట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా విచక్షణా రహితంగా పురుగుమందులు వాడటం మంచిదికాదని, తగినమోతాదు కంటే ఎక్కువగా వినియోగించటం వలన పండించిన పంట రసాయనాలతో కూడి ఉంటుందన్నారు. కాబట్టి పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంలో భాగంఅయిన వేపకషాయం వంటి వాటిని వాడుతూ నివారణా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. మిత్ర పురుగులు వాటి వల్ల కలిగే లాభాలు ,వాటి రక్షణా చర్యలు గురించి చర్చించటం జరిగింది.పంట మొక్కల ఆరోగ్య పరిస్థితులను ఎలా గమనించాలి, మొక్కలో ఏదైనా పోషక లోపాలు ఉన్నాయా, తెగుళ్ళు ఉన్నాయా వంటి తదితర విషయాలు క్షుణ్ణంగా వివరించారు. ఈకార్యక్రమంలో రైతులు, గ్రామవ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మందరాడ హైస్కూల్లో జైహింద్ పార్క్ ప్రారంభం

విశాలాంధ్ర-రేగిడి : విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జూనియర్ రెడ్ క్రాస్ ఉపాధ్యాయుడు అదపాక దామోదర రావు, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు ఆధ్వ ర్యంలో సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జైహింద్ పార్కును ప్రారంభించారు . పాఠశాల విద్యార్థులు తో వివిధ రకాల పూల మొక్కలను ఉద్యానవనంగా నాటారు.అనంతరం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రావు గడే అప్పలనాయుడు, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, నాగ భూషణరావు వెంకట్రావు ,వెంకటరమణ కళ్యాణమ్మ,ఆనంద్ కుమార్ పాల్గొన్నారు

బొబ్బిలి డిఎస్పీ, సిఐలకు కృతజ్ఞతలు చెప్పిన రీజనల్ కోఆర్డినేటర్

విశాలాంధ్ర-బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని 13కేంద్రాల్లో ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకుసహకరించిన బొబ్బిలి డి.ఎస్పి మోహనరావు, పట్టణ సీఐ పల్లిన రావులకు శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ చింతల చలపతిరావు కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా వారిని కలిసి బోకెలు ఇచ్చి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. బొబ్బిలి పట్టణంలోని 13కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన పోలీస్ సిబ్బంది అందరికీ డి.ఎస్పీ సమక్షంలో ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు ఎన్ సి సి ఆఫీసర్ గుప్తా , కామర్స్ లెక్చరర్ కిల్లాడ శంకర రావులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు అన్ని గ్రామాలకూ అందాలి

విశాలాంధ్ర-కురుపాం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గడపగడపకీ మన ప్రభుత్వం అభివృద్ధి పనులు పంచాయతీ లో అన్ని గ్రామాల్లో జరిగేలా చూడాలని నాయకులు భుజంగ రావు ,సుబ్బు తదితరులు ఎంపీపీ శెట్టి. పద్మావతి కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులు కొన్ని గ్రామాలకు పరిమితము చేయటం వలన మిగిలిన గ్రామాల్లో ఇబ్బందులు పడుతున్నారనీ సకాలంలో స్పందించి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విలేకరి ఆధ్వర్యాన జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన హెచ్ఎం, పలువురు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో టెక్కలవలస గ్రామంకు చెందిన తెర్లాం విశాలాంధ్ర విలేకరి తోలేటి సింహాచలం తన మనుమరాలు అన్విక పుట్టిన రోజు సందర్భంగా పెరుమాలి జెడ్పిహెచ్ హైస్కూల్ ఆవరణలో తన సొంత ఖర్చులతో సోమవారం 50 బాదం మొక్కలు,10 కిస్మిస్ మొక్కలను ఎండిఓ ఎస్.రామకృష్ణ, తహశీల్దార్ డోల రాజేస్వరావు, స్కూల్ హెచ్ఎం శ్రీదేవిచే మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ యువజన నాయికులు,సచివాలయం సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణ పరిధి 18వ వార్డు మొగిలివీధిలో నివాసం ఉంటున్న కొట్టుబడి అప్పారావు మృతిచెందడంతో సోమవారం మృతుని భార్య సూరీడమ్మకు తక్షణ సహాయం కింద వైఎస్ఆర్ బీమా రూ.10వేలు నగదును 18వ వార్డు కౌన్సిలర్ కిల్లారి మోహనరావు అందజేశారు. మిగతా రూ.90వేలు మృతుని భార్య వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అగ్ర నాయకులు, 16వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కె. వెంకటరమణ, కోఫ్షన్ సభ్యులు బి. దుర్గారావు, వెల్ఫేర్ సెక్రటరీ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యా యత్నం



విశాలాంధ్ర-బెలగాం : తల్లి మందలించడంతో యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలం చెల్లంనాయుడు వలస గ్రామానికి చెందిన చంద్ర సోమేశ్వరరావుకు త్రాగుడు అలవాటు ఉండేది కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు. గత 6నెలలుగా త్రాగుడు మానివేశాడు. సంక్రాంతి నుండి మరల మద్యం సేవించడంతో తల్లి మందలిస్తూ ఉంటుంది. అలాగే ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి రావడంతో తల్లి తీవ్రంగా మందలించింది. దీనితో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

సెంచూరియన్ ఆప్టోమెట్రీ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో బీఎస్సీ ఆప్టోమెట్రీ చదువుతున్న విద్యార్థులకు అగర్వాల్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. సోమవారం అగర్వాల్ కంపెనీ ప్రతినిధులు జెమినా ఎస్. హుంబెర్ట్, ఆర్.లోకేష్ ప్రాంగణానికి వచ్చి విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ఉద్యోగాల నిమిత్తం మౌఖిక పరీక్షలు జరిపారు. అనంతరం క్యాంపస్ పరిశీలించి ఇక్కడ ప్రయోగశాలలు, పరికరాలు, వసతులు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని కొనియాడారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, డీన్ కె.కృష్ణమూర్తి, విభాగాధిపతి శ్రావణి, బెనర్జీ, దినేష్, సోనీ, సన్నీడియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, పారామెడికల్ డీన్ ఎం.లక్ష్మీనరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్ర మైన వేపాడ జిల్లా పరిషత్తు హైస్కూల్లో జనవరి 24న జరగబోయే జాతీయ బాలిక దినోత్సవంలో భాగంగా సోమవారం నిర్వహించిన మండలస్థాయి వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం పోటీలలో ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.ఈ మేరకు వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో ఎస్.హరిణి, వక్తృత్వంలో ఎన్.వర్షిని, చిత్రలేఖనంలో డి.చంద్రశేఖర్ లు కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానంలో కె. పావని, వ్యాసరచన పోటీలో వై. మానస తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు.ఈ మేరకు విద్యార్థులకు సూచనలు సలహాలు అందించిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు. సిబ్బంది అభినందించారు

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-జామి. మడంల కేంద్రమైన జామిలో ఉన్న ఆర్యవైశ్యకులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ వాసవి మాత ఆలయంలో ఉత్సవమూర్తికి తండాలభిషేకం నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విన్నకోట సీతారామయ్య, కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు, యిండుపూరి సుబ్బరాజు, టి.సతీష్, ఐ.వై.సతీష్,భీమసింగి వసంత,జాగరం వాసవి క్లబ్ సభ్యులు, జామి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విప్లవ తేజం నేతాజీ సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్దనున్న గురాన అయ్యలు కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి జనసేన నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకరమైన ఇండియన్ సివిల్ సర్వీసును తృణప్రాయంగా వదిలి భరతమాత దాస్యశృంఖలాలను విడిపించుటకై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గున్న దేశభక్తుడు నేతాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి కాటం అశ్విని, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు),యువ నాయకులు ఎంటి రాజేష్, లోపింటి కళ్యాణ్,పవన్ కుమార్,మహేష్, శ్రీనివాస్, పట్నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కి టోర్నమెంట్ కు మణి



విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో కాగాం గ్రామానికి చెందిన జి.మణి బౌలర్ వై ఎస్ సి ఎల్ లీగ్యూ (యంగ్ స్టార్స్ క్రికెట్ లీగ్యూ) అండర్ 19 కు జిల్లా స్థాయి ట్రైల్స్ నవంబర్ 20 న మధురవాడ లో జరిగిన పోటీలలో ఎన్నిక అయ్యి జనవరి 24, 25 జరగబోయే రాష్ట్ర స్థాయి కి టోర్నమెంట్ కు ఎంపిక అయ్యారు.

రక్త హీనత తో నిండు గర్బిణీ మృతి



విశాలాంధ్ర- కురుపాం : రక్తహీనతతో నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన మండలంలో పి.లేవిడి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం , ఆశ వర్కర్ లు అందించిన వివరాలు ప్రకారం పి.లేవిడి గ్రామానికి చెందిన ఆరిక శ్రావణి (23) (భర్త మోహనరావు) 8వ నెల మొదటి వారం లో గ్రామంలో ఫ్యామిలీ పిజిషన్ కాన్సెప్ట్ మెడికల్ క్యాంపు నిర్వహించినప్పుడు రక్తపరీక్ష నిర్వహించగా ఏడు పాయింట్లు రక్తం ఉందని గుర్తించి పార్వతిపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడంతో అక్కడ ఒక ప్యాకెట్ రక్తం ఎక్కించగా రక్తం తక్కువగా ఉంది బిడ్డ అడ్డంగా ఉంది తప్పనిసరిగా ఉండాలని చెప్పినప్పటికీ ఉండకుండా వచ్చేసారని ఆదివారం సాయంత్రం నొప్పులు రావడంతో భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108 ద్వారా తీసుకువెళ్లి మళ్లీ వచ్చేసారని సోమవారం ఇంటి వద్ద మృతి చెందిందని తెలిపారు.

పలు కుటుంబాలను బేబీనాయన పరామర్శ

విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలి మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.మండలం అన్నంనాయుడు వలస గ్రామంలో ఇటీవల సూర్పు యంత్రం బాల్తా పడి మృతిచెందిన లో ప్రమాదవశాత్తు గొర్ల తిరుపతమ్మ, పాల లక్ష్మనమ్మ కుటుంబాలను , గాయపడిన మడక సత్యమ్మ కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల మడక నారాయణ రావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు ఇంటికి వెళ్ళి మృతుడు తల్లిని పరామర్శించారు. కొట్నాన సింహాచలం అనారోగ్యం కి గురి అయ్యారు తెలుసుకుని పరామర్శించారు. బొబ్బిలి మండలం జగన్నాథపురం గ్రామంలో ఉరిటి శంకర్‌రావుకుమార్తె రజస్వల కార్యక్రమానికి హాజర య్యారు. అలాగే పలువురు బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

లక్ష్మీపురంలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో ఎమ్మెల్యే అల జంగి జోగారావు సారధ్యంలో "గడప గడపకు మనప్రభుత్వ" కార్యక్రమంను సోమవారంనాడు నిర్వహించారు. ఎమ్మెల్యే జోగారావుకు సర్పంచ్ టి.సత్యవతి వెంకటరమణ, ఎంపిటిసి టి. పార్వతి గంగునాయుడు, మాజీఎంపీటీసి దాసరి నాగరత్నం, సురేష్, పువ్వల రాము సచివాలయం కన్వీనర్లు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలనుకలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకొని,వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గూర్చి ఆరాతీశారు. ఇంతవరకునియోజక వర్గంలో 173రోజుల్లో 53 సచివాలయాల్లో గడప గడపకు కార్యక్రమం పూర్తి చేశామని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములునాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జి,మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల అధికారులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

శ్మశానవాటిక కు హద్దులు నిర్ధారించి హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర-కురుపాం: మేజర్ పంచాయతీ కురుపాం పరిదిలో మంతిన వలస ర్ఘ కాలం గా తమ ఆధీనంలో ఉన్న స్మశాన వాటిక కు హద్దులు నిర్ధారించీ... సంపూర్ణ హక్కు మంజూరు చేయాలని కోరుతూగదబ కులం వ్వారు తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్ కు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి. నాగేశ్వరరావు ,ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ ,మాజీ వైస్ ఎంపీపీ వంజరాపు .కృష్ణ లతో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఫేస్ యాప్ ను అంగీకరించేది లేదు...

సిడిపిఓ ఉమకి వినతిపత్రం

విశాలాంధ్ర-శృంగ వరపు కోట: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు సీడీపీఓ ఉమకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘ జిల్లా అధ్యక్షులు వాడపల్లి మాణిక్యం, కార్యదర్శి సుశీల మాట్లాడుతూ జనవరి 31వ తేదీ నుండి ప్రభుత్వం ప్రతిపాదించిన ఫేస్ యాప్ ను మేము అంగీకరించమని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ అమలు చేయాలని, సకాలంలో జీతాలు బిల్లులు ఇవ్వాలని పై డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి ఉంటుందని ఏఐటీయూసీ నాయకులు మాణిక్యం, డి సుశీల, కే.ఆదిలక్ష్మి, డి. హైమావతి, ఎస్.కనకమహాలక్ష్మి, జి.కోటి తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ని గుండాలపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆధాడ నాగరాజు, తమన్నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి రామకృష్ణారావులు అన్నారు. తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని మండలంలో గుండాలపేట గ్రామం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయని పిసిని సరస్వతి నేతాజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లా దుతూ అతి వాదులలో ప్రముఖ వ్యక్తి నేతాజీ అని, బ్రిటిష్ సైన్యాన్ని కి ఎదురు తిరిగి ఆజాద్ హింద్ ఫౌజ్‌ని స్థాపించి రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొన్నారని తెలిపారు. దేశవాసులనుద్దేశించి మీరు నాకు రక్తానిస్తే స్వాతంత్ర్యనిస్తానని నినదించిన మహోన్నత వ్యక్తి నేతాజీ అని, ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్ పిసిని తులసి, విద్యార్థులు పాల్గొన్నారు.

జక్కువానిబందను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కృష్ణరాయపురం గ్రామంలో ఇటీవల వివాదాలకు కారణమవుతున్న జక్కువాని బందని డిప్యూటీ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల సర్వేయర్ ఎం.శంకరరావులు సోమవారం సందర్శన చేశారు. జేసీ ఆదేశాల మేరకు ఎఫ్ఎం బి ప్రకారం చెరువు హద్దులు నిర్ణయించామని చెప్పారు. మంగళవారం నుండి జేసిబితో ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. వారితోపాటు వి ఆర్ ఓ బాబూరావు, రైతులు పాల్గొన్నారు.

ఐదుగురి ఉపాధ్యాయలకు పదోన్నతులు

విశాలాంధ్ర-భామిని: రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిం చడంపై పి.అర్.టి.యు మండల అధ్యక్షులు వలురౌతు శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కల్పిస్తూ తాజా కౌన్సెలింగ్ లో ఎం.పి.పి.ఎస్ బత్తిలి(అర్)లో విధులు నిర్వహిస్తున్న పి.అర్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ మీసాల ప్రఫుల్ కుమార్ కు కొత్తూరు మండలం బలద పాఠశాలకు పత్తిక సునీల్ బత్తిలి భామిని హై స్కూల్, కొండగొర్రి మిన్నారావు నేరడీ నుండి సులకజోడు,కే శ్రీనివాసరావు ములపేటకు కే త్రినాధ్ కోసాలి నుండి కొమ్మువలస పదోన్నతులు పై వెళ్లి సోమవారం నియామక పత్రాలు అందజేసి బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో పి.అర్.టి.యు గౌరవ అధ్యక్షుడు బి.ప్రసాద్‌రావు, అఫీన్, జిల్లా కార్యదర్శులు గౌరు నాయుడు గేదెల శివ, రామచంద్ర రావు,హైమవతి తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సేవలు శ్లాఘనీయం

విశాలాంధ్ర-పాలకొండ: నేతాజీ సుభాన్ చంద్రబోస్ భారత దేశానికి అందించిన సేవలు శ్లాఘనీయమని ఎంపీయుపీ పాఠశాల హెచ్ఎం పరంకుశం నాయుడు పేర్కొన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులతో సుభాష్ చంద్రబోష్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ యువత చదువుల రంగాల్లో ముందుండి దేశం కోసం పనిచేయాలని, చంద్రబోష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, తదిరులు పాల్గొన్నారు.